సత్యవతి రాథోడ్‌కు అభినందనలు

డోర్నకల్, ఫిబ్రవరి 4 : మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్‌కు శాసన మండలిలో బీఆర్ఎస్ విప్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం డోర్నకల్ బీఆర్ఎస్ నాయకుడు మాన్యు పాట్నీ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బోడ శ్రీను ఉన్నారు.

ఎమ్మెల్సీ సత్యవతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిచ్చ్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

రవికుమార్‌కు పరామర్శ

గూడూరు, ఫిబ్రవరి 4 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు బానోత్ రవికుమార్‌ను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మచ్చర్ల గ్రామంలోని రేగడితండాకు చెందిన బానోత్ రవికుమార్ తండ్రి బిచ్చ్యానాయక్ అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి రేగడితండాకు వెళ్లి బిచ్చ్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలగం సంపత్‌రావు, నూకల సురేందర్, బానోత్ రామన్ననాయక్, దేవేంద్రాచారి, బెజ్జం రమేశ్, సురేశ్, శ్రీనివాస్, బాలూనాయక్, స్టాలిన్, సంపంగి రాములు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ మాలోతు కవిత

రోడ్డు ప్రమాదంలో యువ డాక్టర్ మృతి

మహబూబాబాద్ రూరల్ : మేడ్చల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువ డాక్టర్ మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం..మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురానికి చెందిన చుక్క శ్రీనివాస్ కొడుకు శ్రీచరణ్(26) హైదరాబాద్‌లోని కిమ్స్ లో డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మంగళవారం ఉదయం దవాఖానకు బైక్‌పై వెళ్తుండగా, మేడ్చల్ ప్రధాన రహదారిపై ఓ కంటెయినర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. మాజీ ఎంపీ కవిత ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విలీన సభను జయప్రదం చేయాలి

బయ్యారం: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని దొరన్న స్మారక భవనంలో పోస్టర్లు, కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీశ్ మాట్లాడుతూ.. పాట ప్రభుత్వాలను ప్రశ్నించాలని, ప్రజల పక్షాన నిలవాలన్నారు. సూర్యపేటలో నిర్వహించనున్న విలీన సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, నాగేశ్వరరావు, వీరభద్రం, సురేశ్, తేజ పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి ఒకరి ఆత్మహత్య

గూడూరు, జనవరి 4 : పురుగుల మందుతాగి ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని దామరవంచ గ్రామ పరిధి లక్ష్మీతండాలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నూనావత్ రమేశ్(35) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం సీహెచ్‌సీకి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో రమేశ్ మృతిచెందాడు. భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

CHANGE OF NAME
I, **RKMOURYA GHANAPURAM S/o. RAMASWAMY** R/o. H.No. 20-98/A1, Jai Bheem Nagar. Thorrur municipality and Mandal. Mahabubabad district. Changed my name from **GANAPURAM RAMAKRISHNA, S/o. RAMASWAMY** to **RKMOURYA GHANAPURAM S/o RAMASWAMY** for all purposes.

CHANGE OF NAME
I, **SYEDA MAHEK, W/o. SYED SADIQ** R/o. H.No. 3-9, Madipally Village of Thorrur Mandal. Mahabubabad district. Changed my name from **THIRUNAGARI YAMUNA D/o. THIRUNAGARI VIDYASAGER,** to **SYEDA MAHEK, W/o. SYED SADIQ** for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దందాల్లో దాదా?

- **చేసేది ప్రైవేటు ఉద్యోగం.. షాడో ఆఫీసర్‌గా చలామణి**
- **ఇసుక, నల్లబెల్లం, బియ్యం దందాల్లో ఆరితేరిన ఘనుడు**
- **ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేస్తూ హల్‌చల్**
- **కొందరు ప్రభుత్వ అధికారులకు బెదిరింపులు**

నర్సింహులపేట, ఫిబ్రవరి 4 : చేసేది ప్రైవేటు ఉద్యోగం.. అయినా, దందాల్లో దాదాగిరి చేస్తున్నాడు. 'మండల అధికారి మా బంధువే.. నేను చెబితేనే అన్ని పనులు అవుతాయి.. లేకుంటే అగిపోతాయి' అని వాగుల్లో ఇసుక దందా, నల్లబెల్లం, బియ్యం దందాల్లో ఓ వ్యక్తి ఆరితేరిపోయాడు. చేసేది ప్రైవేట్ ఉద్యోగమే.. అయినా, అతను చేసే హంగామా అంతాఇంతా కాదు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా ఆస్తులను కూడబెట్టుకుంటున్నారు. ఒక మాటలో చెప్పాలంటే ఇక్కడ ఓ వ్యక్తి షాడో ఆఫీసర్‌గా చలామణి అవుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దందాలను నివారించాల్సి అధికారులు నిశ్శబ్దంగా ఉంటే అతగాడు మాత్రం రాత్రి సమయాల్లో వాగుల్లో ఇసుక ట్రాక్టర్లు నిలిపివేయడం.., రోడ్లపై వచ్చిన ఇసుక ట్రాక్టర్లను, బెల్లం, బియ్యం వాహనాలను తనిఖీ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన ఓ నాయకుడు అతడిని ఓ ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్‌గా నియమించి, మండలంలో జరిగే దందాల వెనుక ఎవరున్నారనే సమాచారం సేకరిస్తున్నారని ఓ వర్గం చెబుతుండగా.., మరోవర్గం మాత్రం ఆ వ్యక్తి బెదిరింపులకు దిగుతున్నాడని అంటున్నారు. ఇంకో విషయమేమిటంటే సదరు ప్రైవేటు ఉద్యోగి ప్రభుత్వ అధికారులను సైతం బెదిరింపులకు గురిచేస్తున్నారని కొందరు అధికారులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అతనంటేనే వెనకడుగు వేస్తున్నారని సమాచారం. అతగాడికి రాత్రి సమయాల్లో వాగులు, రోడ్లపై వాహనాలను తనిఖీ చేసే అధికారం ఎవరు ఇచ్చారని మండల వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. ఇదిలా ఉంటే ఇసుక అక్రమ దందాను అరికట్టేందుకు వాగులో రెవెన్యూ సిబ్బంది మంగళవారం మూడు ఇసుక ట్రాక్టర్లను నిలిపివేసి, మామూళ్లు ఇచ్చిన ట్రాక్టర్లను వదిలేశారని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణం కోసం రెండు ట్రాక్టర్ల ఇసుకను తీసుకెళ్లేందుకు తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకున్నాడు. వాగులోకి ఇసుక తీసుకునేందుకు వెళ్లిన ట్రాక్టర్‌ను సదరు ప్రైవేటు ఉద్యోగి నిలిపివేశాడు. దీంతో ఆ వ్యక్తి తహసీల్దార్ అనుమతి తీసుకున్నానని చెబితే.. 'తహసీల్దార్ నా ఫోన్ ఎత్తడం లేదు.. ఎత్తమని చెప్పు' అని మండల మెజిస్ట్రేట్ అని చూడకుండా హుకూం జారీ చేశాడంటే.. ఆ షాడో వెనుక ఎవరి హస్తం ఉందోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. దందాదారులకు కొమ్ము కాసే షాడోకు కొందరు అధికారులు కూడా సహకరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వారిని ఆగడాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వైద్య సేవలను సకాలంలో పూర్తి చేయాలి

డీఎంహెచ్‌వో మురళీధర్

నెల్లికుదురు, ఫిబ్రవరి 4 : వైద్య సేవల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ సకాలంలో వందశాతం పూర్తి చేయాలని డీఎంహెచ్‌వో గుండాల మురళీధర్ వైద్యాధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశ డే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మండలవ్యాప్తంగా ఎంతమంది ఆశలు పని చేస్తున్నారు..?, అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి నిర్వహణ, మందుల నిల్వలు, రోజువారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పంపిణీ చేస్తున్న మందుల వివరాలతోపాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు, ప్ర సూతి కేసులు, చిన్నపిల్లలకు టీకాల వంటి కార్యక్రమాల ను వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శారద, డాక్టర్ రమ్య, సీహెచ్‌వో శాంతమ్మ, ఇన్‌చార్జి డీపీహెచ్‌వో మంగమ్మ, పీహెచ్ఎన్ రజిని, సూపర్‌వైజర్లు వసంత, షాహీన్ , తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మురళీధర్

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎంహెచ్‌వో జీ మురళీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శాసన మండలి, పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 482 గ్రామ పంచాయతీల్లో 4,110వార్డుల వారీగా ఓటరు జాబితాలో సవరణలు, అభ్యంతరాలు ఉంటే చర్చించి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని రెండో ఓటరు సవరణలపై రెండు రోజుల పాటు సమావేశాలు నిర్వహించి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలోని 193 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా, పోలింగ్ బూత్‌లపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీపీవో హరిప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నట్టల నివారణకు కృషి చేయాలి

నట్టల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నట్టల నివారణకు సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకేపీ, ఆశ, ఏఎన్ఎంలు, మండలస్థాయి అధికారులు కలిసి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులకు సమాచారం అందించాలన్నారు. నులి పురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి.. పిల్లల ఆరోగ్యంపై వాటి ప్రభావం.., నిర్మూలన, వ్యాప్తి నియంత్రణ, ఏ వయసు పిల్లలకు మాత్రలు వేయాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విభాగానికి నోడల్ అధికారి ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, శ్రీనివాసరావు, అధికారులు రాములు, నరసింహస్వామి , విజయ పాల్గొన్నారు.

దాడి కేసులో ఇద్దరికి జైలు శిక్ష

కేసముద్రం, జనవరి 4 : దాడి చేసిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన నరేశ్ అనే వ్యక్తిపై 2018లో దాడి చేశారు. నరేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, కోర్టు కానిస్టేబుల్ నరేందర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ జడ్జి తిరుపతి ఎదుట సాక్షులను ప్రవేశపెట్టారు. ఈ మేరకు కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డికి జడ్జి ఏడాది జైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్‌కు మెమో జారీ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

పెద్దవంగర, ఫిబ్రవరి 4 : తెరుచుకొని అంగన్‌వాడీ కేంద్రం అనే శీర్షికతో ఈ నెల 2న ఇటీవల 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ మాట్లాడుతూ.. రామచంద్రుతండా అంగన్‌వాడీ టీచర్ జాటోత్ మమత విధులకు హాజరైనట్లు ఫొటోను ఐసీడీఎస్ వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారని, కానీ, ఆ రోజు ఆమె విధులకు హాజరు కాలేదని విచారణలో తేలిందన్నారు. రామచంద్రు తండా అంగన్‌వాడీ కేంద్రానికి రెగ్యులర్, టీక్యాతండాకు ఇన్‌చార్జి ఇన్‌చార్జి టీచర్ విధులు నిర్వర్తిస్తున్న ఆమె రెండు చోట్లా విధులకు హాజరు కాలేదని తేలిందని, దీంతోపాటు లబ్ధిదారుల వివరాలు కూడా సరిగా అందించలేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెమోజారీ చేయడంతోపాటు వేతనం నిలిపివేసినట్లు తెలిపారు.

రామచంద్రు తండాలో విచారణ చేపడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభ

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం: విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని సంగ్యతండా గ్రామంలో విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు, పొలం బాట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు పొలాలకు నీరుపెట్టేందుకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఇంట్లో మోటర్ల స్టార్టర్ల దగ్గర ఎర్తింగ్ చేసుకోవాలని, విద్యుత్ పొదుపు కొసం రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను తీసేసి, కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. విద్యుత్ చౌర్యం నేరమని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రమేశ్, ఏఎవో రమేశ్, ఏఈ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా సెంటర్‌లో ఆటో డ్రైవర్ల నిరసన

అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

మదర్ థెరిస్సా సెంటర్‌లో ఆటో డ్రైవర్ల నిరసన

మహబూబాబాద్ రూరల్ : మానుకోట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న డిపో ట్రాఫిక్ అధికారి ఆటో డ్రైవర్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆటో యూనియన్ జాక్ జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి అన్నారు. అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణంలోని మదర్‌థెరిస్సా సెంటర్‌లో మంగళవారం రాత్రి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. ఆర్టీసీ డిపో మేనేజర్ చెప్పినట్లుగా నడుచుకుంటున్నా, డిపోలోని ట్రాఫిక్ అధికారి తన ఇష్టమొచ్చిన పదజాలంతో ఆటో డ్రైవర్లను దూషిస్తున్నాడని, వెంటనే డిపో మేనేజర్ అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బుధవారం జిల్లా ఆటో యూనియన్ జాక్ ఆధ్వర్యంలో డిపో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.

అభ్యంతాలుంటే తెలియజేయాలి

గార్ల, ఫిబ్రవరి 4: ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీవో మంగమ్మ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 90శాతం కొత్త ఓటర్లను నమోదు చేసినట్లు తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేశ్, రామారావు, కందునూరి శ్రీను, సత్యవతి, సంపాల వెంకన్న పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీల పరిధిలో ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే తెలపాలని ఇన్‌చార్జి ఎంపీడీవో యాకయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో గ్రామాల వారీగా ఓటర్ లిస్టును చదివి వినిపించారు. ఓటరు లిస్టులో తప్పులుంటే తెలపాలన్నారు.

రాజకీయ నాయకులతో సమీక్ష...

పెద్దవంగర, ఫిబ్రవరి 4 : ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులతో ఎంపీడీవో బీ వేణుమాధవ్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, ఇతర విషయాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కురవి, ఫిబ్రవరి 4 : టాటాఏస్ వాహనం డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన కురవి మండలం కొత్తూరు(జీ) శివారు తాట్యతండా గ్రామ పరిధిలోని భద్రాచలం ప్రధాన రహదారిపై మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన ఆకాశ్ అనే వ్యక్తి టాటా ఏస్ వాహనంలో మహబూబాబాద్‌కు వస్తున్నాడు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టడంతో ఆకాశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. 108 అంబులెన్స్ ఈఎంటీ నవీన్, పైలట్ అశోక్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ఏరియా వైద్యశాలకు తరలించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 4 : సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై దీపికారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సైబర్ క్రైమ్, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెల్ ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. రానున్న జీపీ ఎన్నికల దృష్ట్యా సమావేశాల నిర్వహణ, నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్సై నరేశ్, కానిస్టేబుల్స్ బాలరాజు, సొంమల్లు పాల్గొన్నారు.

కార్పొరేట్లను కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 4 : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వివేకానంద సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేతన జీవులను సంతృప్తి పరుస్తామని చెప్పి బడ్జెట్‌లో నిరాశ మిగిల్చినట్లు చెప్పారు. పేద ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ ఉందని మోదీ గొప్పలు సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ నుంచి 8 మంది ఎంపీలున్నా చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర విభజన హామీలను గాలికి వదిలారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంనాయక్, రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, నాగన్న, హేమానాయక్, వెంకన్న, రజాక్ పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కురవి, ఫిబ్రవరి 4: కురవి మండలం మొగిలిచర్ల గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖలు సంయుక్తంగా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శనను నిర్వహిం చా యి. కురవి మండల పశువైద్యాధికారి రాజేందర్, బలపాల డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిలుగా హాజరై మమాట్లాడుతూ... కేవలం ఆడదూడలు పుట్టేలా లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వీఏ సంధ్య, మహబూబాబాద్ ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కరిమిళ్ల రఘువీర్, గోపాలమిత్రలు భూక్యా భాస్కర్, పిట్టల కృష్ణ, బత్తుల సంతోష్, పశుమిత్ర శారద, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 4: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏలకు ఉద్యోగం కల్పించాలని సంఘం మండల అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పించాలన్నారు. మంగళవారం హైదరాబాద్ శాంతియుతంగా ధర్నా చేస్తున్న వీఆర్ఏలను అరెస్టు చేయడం సరి కాదన్నారు. అరెస్టు చేసిన వీఆర్ఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వరి పంటల పరిశీలన

దంతాలపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని తూర్పుతండా గ్రామ పంచాయతీ పరిధిలో వరి పంటలను మంగళవారం మండల వ్యవసాయ విస్తరణాధికారి ఉదయ్‌కిరణ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరిలో ప్రస్తుతం జింక్ సమస్య, కలుపు నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అగ్గి తెగులు, కాండం తొలిచే రెక్కల పురుగుల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

కేసముద్రం, జనవరి 4 : మండల కేంద్రంలో నివాసముంటున్న ఓ కానిస్టేబుల్ ఇంట్లో చోరీ జరిగినట్లు మంగళవారం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కానిస్టేబుల్ అంబాల కిరణ్ మండల కేంద్రంలో నివాసముంటున్నాడు. ఈ నెల 2న ఇంటికి తాళం వేసి ఇంటికన్నె గ్రామంలో కాటమయ్య పండుగకు కుటుంబ సమేతంగా వెళ్లారు. మంగళవారం ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి ఉన్నది. బీరువాలో ఉన్న 20 తులాల వెండి పట్టీలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైస్ మిల్లుల్లో అధికారుల తనిఖీలు

కేసముద్రం, ఫిబ్రవరి 4 : మండలంలోని రైస్ మిల్లుల్లో మంగళవారం సివిల్ సప్లయ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయ్ డీఎం కృష్ణవేణి మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని శివరాం, హరికృష్ణ రైస్ మిల్లుల్లో ధాన్యం బస్తాల నిల్వలు, బియ్యం నిల్వలను రికార్డులను పరిశీలించామని, ఎలాంటి తేడాలు లేవన్నారు. మిల్లులకు ఇచ్చిన కోట ప్రకారం మిల్లు ఆడించి బియ్యం అందజేయాలని సూచించినట్లు తెలిపారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

కేసముద్రం, ఫిబ్